www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 30 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 93 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఎలాన్ మస్క్‌తో భారత సీఈఓ పాడ్‌కాస్ట్.. వీడియో వైరల్

జెరోధా సహ వ్యవస్థాప కుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్ర పంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. త్వర లో టెలికాస్ట్ అయ్యే ఆ ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిఖిల్ కామత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అదికాస్త వైరల్‌గా మారింది. 39 సెకన్ల బ్లాక్ అండ్ వైట్ వీడియో క్లిప్‌లో ఓ ఆఫీస్‌లో నితిన్ కామత్, మస్క్ కాఫీ తాగుతూ.. సరదాగా నవ్వుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వీడియోకు క్యాప్షన్ పెట్టండి అంటూ జెరోధా సహ వ్యవస్థాపకుడు రాసుకొచ్చారు. ఈ వీడియో పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే మిలియన్ల వీక్షణలు సంపాదించింది.

# చెక్ పవర్



### సర్పంచ్ పీఠం దక్కకపోతేనేం?

### ఉప సర్పంచి పదవి ఉందిగా!

### తెలంగాణలో జోరందుకున్న స్థానిక సంస్థల ఎన్నికలు

### వ్యూహం మార్చిన నాయకులు

### సర్పంచి నుంచి వార్డు సభ్యుల వరకు అనువైన వారినే ఎంపిక

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల హడావిడి మొదలైపోయింది. ఎవరి వ్యూహాల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అయితే ఎన్నికలో రిజర్వేషన్లు అనుకూలంగా రానిచోట్ల నాయకులు వ్యూహం మార్చారు. సర్పంచి కాకపోయినా చెక్ పవర్ ఉన్న ఉప సర్పంచి పదవిని దక్కించుకొని ఊరిని ఏలుదామని పథకాలు రచించుకుంటున్నారు. ఆయా రిజర్వేషన్లకు చెంది వెంట ఉండేవారు, చెప్పిన మాట వినే అనుచరుడు, లేదంటే అతడి సతీమణిని సర్పంచిగా బరిలోకి దింపి గెలిపించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సర్పంచి నుంచి వార్డు సభ్యుల వరకు అనువైన వారిని ఎంపిక చేసేందుకు నేతలు రాత్రింబవళ్లు సమాలోచనలు చేస్తూ తలమునకలు అవుతున్నారు. సర్పంచి, వార్డు సభ్యులుగా గెలవాలన్నా, ఉప సర్పంచిగా ఎన్నుకోవాలన్నా డబ్బే ప్రధాన బలం. ఒక్కో గ్రామంలో ఒకలా ఖర్చు అవుతుంది. పట్టణ ప్రాంతానికి దరిదాపుల్లోని గ్రామాల్లో రూ.50 లక్షలకు పైగా, మండలాలకు దూరంలోని పల్లెల్లో కనీసం రూ.10 లక్షల వరకు ఖర్చయ్యే అవకాశం ఉందని ఆశావహులు అంటున్నారు. ఈ నేపథ్యంలో అంత ఖర్చు పెట్టుకోలేని వారికి ఆయా నాయకులు, ఉప సర్పంచి అభ్యర్థులు ఆర్థికంగా అండగా నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. గెలిచాక పనులు అప్పగించాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. ఉప సర్పంచి బరిలో ఉండే నాయకుడు వార్డుల్లో నిలిపేందుకు గెలిచేవారిని, ప్రధాన అనుచరులను ఎంపిక చేసుకుంటున్నారు. ఉప సర్పంచి కావాలంటే వార్డు సభ్యులే కీలకం కానున్నారు. దీంతో చెప్పిన మాట వినేవారితోనే నామినేషన్? వేయించేందుకు సిద్ధం అయ్యారు. వారికి అవసరమైన నామపత్రాలు, పన్నుల చెల్లింపు, ధ్రువపత్రాలు తీసుకోవడం వంటి పనులన్నీ - మిగతా3లో



## అది సరికాదు..

### కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్

- తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోంది
- కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయి
- రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుంది



## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా

- 123 మంది దుర్మరణం
- మరో 100 మంది గల్లంతు
- ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది

## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు

- తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు.. ఇకముందు కూడా ఉండబోవు
- కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నాం
- కానీ ఏ విషయం పైనా చర్చించలేదు

### పంచాయతీ ఎన్నికలు

# ముగిసిన తొలివిడత నామినేషన్ల గడువు

- తొలివిడత పంచాయతీ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల గడువు
- నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 తుదిగడువు
- డిసెంబర్ 3న పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితా వెల్లడి
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరణ
- నేటి నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరణ



హైదరాబాద్

పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు ఇవాళ సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, వచ్చే నెల 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. వచ్చే నెల 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు. డిసెంబర్ 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. రేపటి నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు - మిగతా3లో

## కేసీఆర్ దీక్ష ఓ చారిత్రక ఘట్టం

- దీక్షా దివస్‌ను దసరా, దీపావళి తరహాలో జరుపుకోవాలి.. బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



## అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు



వరంగల్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు - మిగతా3లో

## ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..

### ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!

- ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసులో మహిళా డాక్టర్ షాహీన్ సయీద్

# ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్

- ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానం
- రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నాం
- సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నది



హైదరాబాద్

ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానమని, అందుకే రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిషత్తు ప్లణాళికలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో శనివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నదని, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ళలో - మిగతా3లో

# వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్




భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన "టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025"లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ నిర్ణయం ఎందుకంటే..?**

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు 'మీడియా నామా' తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

**కుర్చీ సమరం వేళ.. సిద్ధూ, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీట్..!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# విజయ్ గూటికి ఏఐడీఎంకే నేతలు



**చెన్నై :** మిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఏ సెంగోట్టయ్యన్ గురువారం నాడు ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజకం(టీవీకే) పార్టీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సీనియర్ లీడర్ పార్టీలో చేరడం టీవీకేకు పెద్ద బలంగా మారింది. రాజకీయ భీష్ముడికి విజయ్ స్వాగతం సెంగోట్టయ్యన్‌ను టీవీకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి విజయ్ సాదరంగా ఆహ్వానించారు. 50 ఏళ్ల అనుభవం ఉన్న రాజకీయ దురందురుడు పార్టీలోకి వచ్చినందుకు విజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఎంజీఆర్(ఎంజీ రామచంద్రన్)ను నమ్ముకుని 20 ఏళ్ల చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన సెంగోట్టయ్యన్.. ఎంజీఆర్, జయలలిత వంటి ఇద్దరు గొప్ప నాయకులకు నమ్మకంగా పనిచేశారని విజయ్ కొనియాడారు. సెంగోట్టయ్యన్ రాజకీయ పరిపక్వత, క్షేత్రస్థాయి అనుభవం టీవీకేకు ఎంతగానో దోహదపడుతుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తల సేవలు వార్తా విశ్లేషణ సినిమా వార్తల సేవలు తెలుగు వార్తా సేవలు గిజ్‌బాట్ వార్తల సేవలు పశ్చిమ తమిళనాడులో పట్టు: సెంగోట్టయ్యన్ ఏఐఏడీఎంకే కంచుకోటగా ఉన్న పశ్చిమ తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీకి చెందిన ప్రభావవంతమైన నాయకుడు. ఆయన ఒక అద్భుతమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరు పొందారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. 2026 ఎన్నికలకు ముందు టీవీకే తమ క్షేత్రస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నందున, సెంగోట్టయ్యన్‌కు కీలకమైన సంస్థాగత బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. అంతేకాకుండా టీవీకే అధికారంలోకి వస్తే, పాలనలో కూడా ఆయనకు భాగస్వామ్యం లభిస్తుందని హామీ ఇవ్వబడింది. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు కారణం జయలలిత మరణం తర్వాత వరుసగా మూడు ఎన్నికల ఓటముల నుంచి పార్టీ కోలుకోవాలంటే అన్ని వర్గాలను ఏకం చేయాలని సెంగోట్టయ్యన్ గట్టిగా వాదించారు. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరించబడిన నాయకులు శశికళ, ఓ.పన్నీర్‌సెల్వం (రాఖీ), టి.టి.వి. దినకరన్‌లను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని ఆయన పదేపదే ఎడప్పాడి పళనిస్వామిని కోరారు. ఓ.పన్నీర్‌సెల్వం, శశికళలను కలిసిన తర్వాత పళనిస్వామి మొదట సెంగోట్టయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించి, ఆ తర్వాత బహిష్కరించారు. తన బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఈపీఎస్ పార్టీలో నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని సెంగోట్టయ్యన్ విమర్శించారు.

## అది సరికాదు..
## కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్



**చెన్నై:** కేంద్రంపై మరోసారి తమిళనాడు సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడును కేంద్రం మోసం చేస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోందని.. కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయంటూ కేంద్రాన్ని స్టాలిన్ నిలదీశారు. రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకుంటూ, తమిళనాడు ప్రజల గొంతును బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సరైనదేనా? అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళనాడు డిమాండ్లు, అవసరాలను లేఖలు, వ్యక్తిగత పిటిషన్లు, శాసనసభ తీర్మానాల ద్వారా తీసుకొని వాటిని వినకపోవడం న్యాయం కాదు. అత్యధిక పన్ను ఆదాయాన్ని ఉత్పత్తి చేసే రాష్ట్రమైన తమిళనాడును మోసం చేయడాన్ని మనస్సాక్షి ఉన్న ఎవరూ అంగీకరించరు. మేము తలవంచం. నిటారుగా నడుస్తాం. రాబోయే పార్లమెంటరీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం.. తమిళనాడు ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పాలి" అంటూ స్టాలిన్ డిమాండ్ చేశారు.

## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..



దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు. శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర
# ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!



ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 ఏళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది.

**మొదటి పెళ్లి, విడాకులు.. రెండో వివాహం**

2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, 2012లో వారు విడిపోయారు. "ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను" అని ఆమె మాజీ భర్త హయత్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు.

**జూనియర్ డాక్టర్‌తో ప్రేమాయణం.. మూడో పెళ్లి**

ఈ క్రమంలోనే హర్యానాలోని అల్-ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారితీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ (%జీవవీ%) మహిళా విభాగం 'జమాత్ ఉల్-మోమినాత్' సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలం వైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి.

**షాహీన్ ప్రమేయంపై కుటుంబ సభ్యుల విస్మయం**

ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను" అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతిచెందిన విషయం తెలిసిందే.

## రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?

చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు. అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. ఈ మధ్యకాలంలో

కేరళ ల చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు.అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది.

# కేసీఆర్ దీక్ష ఓ చారిత్రక ఘట్టం

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేపట్టిన దీక్ష ఒక చారిత్రక ఘట్టమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వతంత్ర సంగ్రామ పోరాటంలో సిపాయిల తిరుగుబాటు, జలియన్వాలా బాగ్, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి అనేక ముఖ్య ఘట్టాలు ఉన్నాయని.. అదే తీరుగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలోనూ అపూర్వమైన ఘట్టాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. చరిత్రను మలుపు తిప్పిన సమున్నత సందర్భాలలో కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి అని నవంబర్ 29, 2009వ సంవత్సరం ఉద్యమ చరిత్రలో ఒక ఉజ్వల దృశ్యంగా నిలిచిపోతుందన్నారు.

'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో'.. 'కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా' అంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన నినాదం సమరనాదంగా పనిచేసి మొత్తం తెలంగాణ జాతిని ఏకం చేసిందని, 11 రోజుల పోరాటంతో తెలంగాణలో పోరాటం పోటెత్తిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కలిసి వచ్చి తెలంగాణ కావాలని కొట్లాడరని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చి డిసెంబర్ 9 తేదీన తెలంగాణ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన వచ్చిందన్నారు.

కేసీఆర్ దీక్ష కన్నా ముందు దాదాపు పది సంవత్సరాలపాటు మొండి ధైర్యంతో, గుండె ధైర్యంతో గులాబీ జెండా ఎగరేసిన కేసీఆర్.. మార్టిన్ లూథర్ కింగ్ మాదిరి 'ఐ హావ్ ఏ డ్రీమ్' అని ముందుకు సాగారన్నారు. తెలంగాణ కోసం కలకంటూ, తెలంగాణ జాతి కోసం తన పోరాటాన్ని ఇచ్చి సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. 1952 నుంచి కేసీఆర్ తెలంగాణ కోసం గులాబీ జెండా ఎత్తే వరకు అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ పార్టీతో పాటు సమైక్యవాద శక్తులు ఎక్కడికక్కడ తెలంగాణ ఉద్యమానికి చేసిన ద్రోహాలను, మోసాలను గుర్తుంచుకొని మలిదశ పోరాటంలో ఆ సవాళ్లు అన్నింటిని దాటుకుంటూ ముందుకు సాగిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.



ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవి త్యాగాలు, ఎన్నో రాజీనామాలు చేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. తమ పార్టీ ప్రజా ప్రతినిధులు పదవులకు రాజీనామా చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నేతలు పదవుల కోసం బానిస లెక్క పెదవులు మూసుకుని తెలంగాణకు విద్రోహం చేశారని తెలిపారు.

బాలనాగమ్మ బంధనాలు తెంపిన కొడుకు బాలవర్ధి రాజు లెక్క.. తల్లికి జన్మనిచ్చిన తనయుడు కేసీఆర్ అని కీర్తించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకొని ముందుకుపోతే, ఇప్పుడు తెలంగాణ ప్రజల అమ్మను తీసి కాంగ్రెస్ బొమ్మను ఆ పార్టీ నేతలు ప్రతిష్టించారని, తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తీసివేశారని తెలిపిన కేటీఆర్, దీక్షా దివాస్ సందర్భంగా మరోసారి తెలంగాణ తల్లిని తిరిగి సచివాలయంలో పునః ప్రతిష్ట చేసేందుకు ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు.

**దీక్షా దివస్‌ను దసరా, దీపావళి తరహాలో జరుపుకోవాలి..**

దీక్షా దివస్ అంటే ఓ పండుగ, ఓ ప్రతిజ్ఞ అని.. దీక్ష దీవస్ అంటే కేసీఆర్ దీక్ష చేసిన రోజు మాత్రమే కాదని.. ఎప్పటికప్పుడు ఒక దసరా, దీపావళి మాదిరి జరుపుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఆ పండుగలో ఉన్న స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలని.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఆ పండగలు చేసుకున్నట్లుగానే.. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ సోయికి సాన పెట్టుకోవాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రగిలించుకోవాలని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. దీక్షా దివాస్ అంటే ఒక సందర్భం.. ఒక సంఘటన కాదని.. 60 సంవత్సరాల తెలంగాణ చరిత్రను తలుచుకొని, తెలంగాణ కోసం మరోసారి పునరంకితం కావాల్సిన రోజు అన్నారు. ఆగస్టు 15 రోజు జాతీయ జెండా ఎగరవేసి తెల్లదొరల దోపిడీని, బ్రిటిష్ వాళ్ల దుర్మార్గాలను గుర్తుచేసుకున్నట్లుగానే.. నవంబర్ 29 దీక్షా దివస్ నాడు, డిసెంబర్ 9 విజయ్ దివస్ నాడు, జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన మాట తప్పి 1,000 మందికి పైగా బిడ్డల చావుకు కారణమైన కాంగ్రెస్ పార్టీని, లేలేత పిల్లల ఉసురు పోసుకున్న కాంగ్రెస్ ద్రోహాన్ని గుర్తుంచుకోవాల్సిన రోజన్నారు. మరోసారి రాణి రుద్రమ, సమ్మక్క సారక్క, కొమురం భీమ్, సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ వంటి వీరులందరి స్ఫూర్తితో ఈ తెలంగాణకు దక్కిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ.. ఢిల్లీ సామంత రాజుల నుంచి విముక్తి కల్పించాల్సిన అవసరం మరోసారి ఉందన్నారు. 16 మంది ఎంపీలను జాతీయ పార్టీలకు కట్టబెడితే తెలంగాణ గొంతుక పార్లమెంటులో మూగబోయింది అని ఉద్యమ పార్టీగా, తెలంగాణ కడుపున పుట్టిన పార్టీ, తెలంగాణను కడుపులో పెట్టుకునే పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. అలాంటి పార్టీ వల్లనే తెలంగాణకు బలం వస్తుందని, కేసీఆర్ గళంతోనే తెలంగాణ మరోసారి నిలబడుతుంది అన్నారు. కేసీఆర్ మాట, మౌనం రెండు సంచలనమే అని, రెండు సంవత్సరాలుగా తెలంగాణలో కేసీఆర్ మాట లేకుండా రాజకీయం నడవడం లేదని, అంతటి బలమైన ముద్ర కేసీఆర్‌దని అన్నారు. మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను, అవినీతిని ఎప్పటికప్పుడు ఎత్తి చూపుతూ తెలంగాణను కాపాడుకుందామని బీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్..

**తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..**
**ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం**
**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి.**

**గోదావరిఖని:** ఈరోజు ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి వారి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది! 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరపున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆసేతుహిమాచలం ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం....తెలంగాణ స్వ రాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ....దీక్షా దివస్‌ను జరుపుకుందాం..అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,రమణ రెడ్డి,రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి,రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అత్తరుదిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు,సిగిరి రాము,నడిపల్లి సాయి,షరీఫ్,తిరుమల్,గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్,అనిల్,పోయిల రవి,శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.




# చివరి దశకు నక్సల్స్ ఉద్యమం

**హైదరాబాద్ :** అన్నలు.. అలియాస్.. నక్సలైట్లు.. అలియాస్ మావోయిస్టులు.. పేరు ఏదైనా.. పిలిచేది ఎలా అయినా.. వారి పంథా మాత్రం ఒక్కటే. పాలకుల వ్యతిరేక ఉద్యమం.. రాజ్యాంగ వ్యతిరేక ఉద్యమం. దళిత, బహుజన, పీడిత వర్గాల కోసమే పోరాడుతాన్నామంటున్న మావోయిస్టులు.. దళితుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నారు. దాదాపు ఐదు దశాబ్దాలు దేశంలో అజ్ఞాతంలో ఉంటూ ప్రభుత్వాలకు సమాంతర పాలన సాగించే ప్రయత్నం చేశారు. అడ్డు చెప్పిన వారిని అంతం చేశారు. పేదల పక్షాన నిలిచినా.. ఇన్‌ఫార్మర్ల పేరుతో పేద గిరిజనులను చంపేశారు. పోలీసులను పొట్టన పెట్టుకున్నారు. మన శత్రు దేశాలతో చేతులు కలిపి ఆయుధాలు పొందుతున్నారు. అయితే ఇప్పుడు పెరిగిన సాంకేతికత మావోయిస్టుడ మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. రాజ్యాంగేతర శక్తుల ఏరివేతే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా ఈ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వందల మంది భయంతో లొంగుబాట పడుతున్నారు.ఇన్నాళ్లూ ఎర్రజెండాయే మా ఊపిరి అని ఉద్యమం సాగించిన మావోయిస్టులు ఆపరేషన్ కగార్ దెబ్బకు తెల్ల జెండా పట్టుకుని శాంతి మంత్రం జపిస్తున్నారు. తాజాగా మావోయిస్టు కీలక నేత అనంతర్ పేరుతో ఒక ప్రకటన వచ్చింది. 2026 జనవరి 1 నుంచి ఆయుధాలను వదిలించి సాయుధ పోరాటాన్ని పూర్తిగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ప్రతీ మావోయిస్టు ఒకేసారి లొంగిపోయే ఈ నిర్ణయం, గతంలో మల్లోజుల, ఆశన్న వంటి అగ్రనేతల లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనమయ్యిందని అనే వాస్తవాలను ప్రతిబింబిస్తోంది.ఒకప్పుడు మావోయిస్టులకు ప్రజలు అండగా నిలిచేవారు. కానీ ఇప్పుడు మద్దతు దాదాపుగా లేదు. ఇక వరుస ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనపడింది. సిద్ధాంతాలు కనుమరుగయ్యాయి. కేంద్రం కూడా లొంగిపోవాలని పదే పదే పిలుపునిస్తోంది. మావోయిస్టు ఉద్యమ నాయకుల అనుమతితో పునరావాసం, సమాజం లోతో కలసే దిశలోకి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం భారతీయ దేశంలో దీర్ఘకాలంగా కొనసాగిన మావోయిస్టు యుద్ధానికి ఒక మలుపుగా భావించవచ్చు. ప్రాంతీయ రాజకీయాలు, సైనిక చర్యల మధ్య పాదదండనలు, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యమం స్వచ్ఛం దంగా తేలికపడి ఉండవచ్చు. జనజీవనంలో మిళితమవుతూ సామాజిక సహకారంతో మావోయిస్టుల అంతరిక్షంలో సమాధి వస్తుందని దీన్ని విశ్లేషకులు భావిస్తున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం లొంగిపోయేవారి పునరాలోచనలు, పునరావాసంపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మావోయిస్టులు సూచించారు. ఇది సుస్థిర శాంతి ఏర్పడటానికి ప్రాధాన్యత కలిగిన అంశం. మొత్తంగా చాలా ఆపరేషన్లు, అగ్రనేతుల వదిలిపోవడం మావోయిస్టు ఉద్యమ నిర్ధారణలో సమాధి మార్గం మొదలవుతున్నట్లు తెలుస్తోంది.



## చెక్ పవర్

-మొదటిపేజీ తరువాయి

ఆ నాయకులే చూసుకుంటున్నారు.

**కొన్ని సంఘటనలు :**

బషీరాబాద్ మండలంలోని ఓ గ్రామంలో పార్టీ ప్రధాన నాయకుడు సర్పంచి అవుదామని భావించి అన్ని ఏర్పాట్లను చేసుకున్నాడు. తీరా సర్పంచి పదవి బీసీకి రిజర్వు కావడంతో ఉప సర్పంచి పదవిపై కన్నేశాడు. తనకు అనుకూలమైన ఒక వార్డులో నామినేషన్? వేయడానికి సిద్ధమయ్యాడు. ఉప సర్పంచి పదవికి అందరితో ఒప్పందం కూడా చేసుకున్నాడు.

పెద్దేముల్? మండలంలోని మరో గ్రామంలో ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో నిత్యం వెంట తిరిగే కార్యకర్త సతీమణిని సర్పంచిగా గెలిపించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడో నాయకుడు. ఆయన ఓ వార్డు నుంచి బరిలో నిలిచి, ఉప సర్పంచి పదవిని చేపట్టి అన్నీ చూసుకునేందుకు వ్యూహం రచించాడు. ఇప్పుడు చాలా గ్రామాల్లో ఇదే తంతు నడుస్తోంది.

పంచాయతీ ఎన్నికలు : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్? మంగళవారం విడుదలైన విషయం తెలిసిందే. మొత్తం 12,728 సర్పంచి స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 11, 14, 17 తేదీల్లో పోలింగ్? నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల పర్వం కొనసాగుతుండగా, మరికొద్ది గంటల్లో గడువు ముగియనుంది. ప్రచారానికి కేవలం వారం రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో అభ్యర్థులు ప్రచారానికి పోటాపోటీగా వ్యూహాలు రచించుకుంటున్నారు.

## ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్

-మొదటిపేజీ తరువాయి

20శాతం మైనస్‌లో ఉంటామన్నారు. అందుకే విద్యుత్ సమస్యలను తగ్గించడానికి గ్రీన్ ఎనర్జి ఉత్పత్తి చేయాలని భట్టి పేర్కొన్నారు. ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోందన్నారు. ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నామన్నారు. ఎనర్జీ స్టోరేజ్‌లో మైనస్ 4వేల మెగావాట్స్ లో ఉన్నామని, ఎనర్జీ స్టోరేజ్‌పై గతంలో ఎక్కడా ప్లానింగ్ లేదన్నారు. థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదన్నారు. ఎనర్జీ స్టోరేజ్ విషయంలో ప్లాన్ చెయ్యకపోతే మనం మైనస్ 8500 మెగావాట్స్ లో ఉంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్రిడ్ కెపాసిటీ అనేది రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని, గ్రిడ్ ఫెయిల్యూర్ అయితే రాష్ట్రంలో చీకటి తప్పదని భట్టి పేర్కొన్నారు. గ్రిడ్ ఫెయిల్యూర్ అయితే పెట్టుబడులు పెట్టేవాళ్ళు పెట్టరని అన్నారు. సోలార్ పవర్ అనేది వాతావరణం పై ఆధారపడుతుందని, థర్మల్ పవర్ అనేది రాష్ట్రానికి చాలా ముఖ్యమన్నారు. కొందరు తెలియని వాళ్ళు సోలార్ ఉండగా, థర్మల్ ఎందుకు అని అంటారని భట్టి పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో ఇప్పుడే ప్రణాళికలు మొదలు పెట్టకపోతే, వచ్చే పదేళ్లలో పది వేల మెగావాట్స్ థర్మల్ అందుబాటులోకి రాదన్నారు. విద్యుత్ విషయంలో రాజకీయ విమర్శలు చేయడం కరెక్ట్ కాదని, తాము రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం సంకుచిత మనస్తత్వంతో ఆలోచించదన్నారు.

## అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పాం. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోంది" అని కిషన్‌రెడ్డి వివరించారు. నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని, ఇందులో భాగంగా రామప్ప ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ముగిసిన తొలివిడత నామినేషన్ల గడువు

-మొదటిపేజీ తరువాయి

జరగనున్నాయి.

**పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు**

పంచాయతీ ఎన్నికలు 3 విడతల్లో డిసెంబరు 11, 14, 17 తేదీల్లో నిర్వహించేందుకు తెలంగాణ ఎన్నికల సంఘం ఈ నెల 25న షెడ్యూలు విడుదల చేసింది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్, అదే రోజు 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడితో పాటు ఉప సర్పంచి ఎన్నికను సైతం నిర్వహిస్తారు.

**292 వార్డులకు, 32 పంచాయతీలకు ఎన్నికలు లేవు**

న్యాయస్థానాలు వివిధ కేసుల్లో జారీ చేసిన స్టే ఆర్డర్లతో 32 గ్రామపంచాయతీలు, 292 వార్డుల్లో ఎన్నికల నిర్వహణను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25, కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని 2, ఖమ్మం జిల్లా ఎన్కూరు మండలంలోని 4 గ్రామ పంచాయతీలను, పెనుబల్లి మండలంలోని ఒక గ్రామ పంచాయతీని ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మినహాయించింది.

**ఎన్నికల సంఘానికి ఆదేశాలు**

తెలంగాణ రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. వాటికి 2024 సంవత్సరం జనవరిలో పదవీ కాలం పూర్తి అయింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు. బీసీలకు రిజర్వేషన్లను 42 % పెంపుదలతో సెప్టెంబరు 29న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబరు 9న తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలు నిలిచిపోయాయి. తదుపరి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు 50 % రిజర్వేషన్ల పరిమితి మేరకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో తెలంగాణ ఎన్నికల సంఘం ఎన్నికలకు సమాయత్తం అయింది.

**ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేసే అవకాశం**

గ్రామ పంచాయతీల ఎన్నికలను పురస్కరించుకొని ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. గ్రీవెన్స్ మాడ్యూల్ పేరిట ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుల స్వీకరణకు 92400 21456 ఫోన్ నంబర్ నిరంతరం పని చేస్తుందని వెల్లడించింది.

## ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!

పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు.

# గుంటపై మమకారం.. గుట్టుగా నిర్మాణం...

**ఊరు బయట వ్యవహారం.. అందుతుందా సహకారం...**

**అధికార దార్పనికి నిదర్శనమా.. అహంకారమనే మంత్రమా...?**

**మున్సిపల్ అనుమతిలేని సోలిపూర్ నిర్మాణంలో అసలు ఆంతర్యం ఏమిటి...?**

**అంతా "శ్రీశైలం" మల్లిఖార్జునుడికే తెలియాలి..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల బాగోతాలు ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రాచుర్యంలోకి వచ్చాయి.. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు..ఇదే క్రమంలో అనుమతి లేని ఇంటి నిర్మాణనికి అంకురార్పణ చేశాడు ఓ రాజకీయ నాయకుడు. మున్సిపల్ రూల్స్ తెలిసిన వాడే ఊరు బయట ఉన్న మూడు గుంటల భూమిపై మమకారంతో సైలెంట్ గా అక్రమ నిర్మణానికి తెరలేపాడు.. పూర్తి వివరాల్లోకి వెళితే అక్రమ నిర్మాణలకు కేరాఫ్ గా మారిన షాద్ నగర్ ముసిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనంగా అధికార దర్పాన్నీ ప్రదర్శించిన నాయకుడు వారి కళ్ళుగప్పి అహంకారమనే మంత్రంతో అక్రమ నిర్మాణానికి నాంది పలికాడా ? లేక వారి అండతోనే మొత్తం నిర్మాణం పూర్తి చేసి కథను "మమ" అనిపించాలని అనుకున్నాడా..పట్టణంలో నిత్యం వివాదాలుగా మారుతున్న అనుమతులు లేని ..అక్రమ నిర్మాణాలకు కోదువే లేని షాద్ నగర్ మున్సిపాలిటీలో షాద్ నగర్ మార్కెట్ యార్డ్ సమీపాన సోలిపూర్ తండా పాత జాతీయ రహదారికి కొత్తకళ రావడంతో ఆనుకోని ఉన్న తన మూడు గుంటల భూమికి అన్ని వసతులను సమాకుర్చుకున్న నాయకుడు మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులేని సోలిపూర్ వద్ద సదరు అధికార పార్టీ నాయకుడు తన నిర్మాణంలో కనీసం మున్సిపల్ నియమ నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు అనే విమర్శలు చుట్టుముట్టాయి. వేగంగా వారం వ్యవదిలోనే పుట్టింగ్లు, పిల్లర్లతో పనులను పరిగెత్తిస్తున్న నాయకుడు అదనంగా మరో నాలుగు పిల్లర్ల నిర్మాణంతో భవనాన్ని విస్తరించేలా ప్రక్కన్నే ఉన్న విద్యుత్ స్తంభం తొలగిం చేందుకు సంబంధిత విద్యుత్ శాఖతో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. అక్రమ నిర్మాణం విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది వెంటనే శుక్రవారం నాడు నిర్మాణ స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితులను వాకబు చేశారు. విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చేతులు దులుపుకున్నారు. అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్న నాయకుడిని ఫోన్ ద్వారా అక్కడి సిబ్బంది సంప్రదించగా స్పందించకపోవడం గమనార్హం. చూడాలి మరి షాద్ నగర్ పురపాలికలో మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై నోటీసులిస్తూ కాలం వెల్లదిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్న వేళ ఆధిలోనే నిర్మాణ దశలోనే ఉన్న అక్రమ కట్టడాని ఆపుతారా ? లేక అధికార దర్పనానికి తలోగ్గి నిర్మాణనికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా వేచి చూద్దాం మరి.. అంతా ఆ "శ్రీశైలం" మల్లికార్జునుడికి తెలియాలి..

# మహిళల ఆత్మనిర్భరతకు దారితీసే వృత్తి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

**- సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్.**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మహిళల స్వావలంబన, ఆర్థిక ప్రగతి, జీవన ప్రమాణాల పెరుగుదల దృష్ట్యా మణుగూరు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ మరియు జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి వృత్తి విద్యా కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు ఈ రోజు అనగా శనివారం నాడు పి.వి. కాలనీ లోని సింగరేణి సేవా సమితి భవన్లో ప్రారంభించబడినాయి. ఈ కార్యక్రమాన్ని సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మరియు డిజిఎం (పర్సనల్) %ఽ% అధికార ప్రతినిధి ఎస్. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గా సుమతి రామచందర్ మాట్లాడుతూ.... "మహిళల సాధికారత కోసం సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుంది. కుటుంబాలలోనే కాక సమాజంలో కూడా మహిళలు ఆర్థికంగా బలపడేలా చేసేందుకు వృత్తి విద్య కీలక సాధనం. 2002 నుండి మణుగూరు ఏరియాలో చేర్పించిన వివిధ శిక్షణ కార్యక్రమాల ద్వారా పలువురు మహిళలు ఇళ్లలోనే ఆదాయ వనరులు సృష్టించుకుని విజయవంతమైన స్వయం ఉపాధి దారులుగా ఎదిగి నిలుస్తున్నారని" అన్నారు. అదే ఉత్సాహంతో ఈ కొత్త శిక్షణా కోర్సుల్లో చేరిన మహిళలు తమ ప్రతిభను మరింతగా వికసింపజేసుకుని చిన్న యూనిట్లు, స్వయం ఉపాధి కేంద్రాలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణను పూర్తిచేసిన వారికి హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ వారు అందజేసే సర్టిఫికెట్లు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు దోహదం చేస్తాయని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, యెల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవ సెక్రటరీ షాకీరా, సేవా సభ్యులు, పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక పునర్జీవముతోనే ఆదివాసి చట్టాలు రక్షించబడతాయి



**సామాన్యుడి అస్త్రంరంపచోడవరం** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్లో రంప చోడవరం మండలం వేములకొండ పంచాయతీ పరిధిలో దార్ల వలస గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడి మురళి మాట్లాడుతూ.

**సాంస్కృతిక పునర్జీవమ్మతోటే ఆదివాసుల అభివృద్ధి:**

భారత రాజ్యాంగంలో ఆదివాసులకు ఐదో షెడ్యూలు మినీ భారత రాజ్యాంగం అని దీనిని ఆదివాసులు వినియోగించుకొని చట్టాలను హక్కులను అవగాహన చేసుకుని పరిరక్షించాల్సిన బాధ్యత మనపైనే ఉందని ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోనే ఆధిమ తెగలు చాలా ప్రత్యేకమైన అని వారు తమ సంస్కృతిలో అంతర్భాగంగా భూమిని అడివి,నీళ్లు, నిప్పు,ఆకాశం ఏ విధంగా పూజించాలి అవి మానవాళికి భావితరాలకు ఏ విధంగా వినియోగించాలో భావితరాకులకు అందించాలో ఆదిమ తెగలల్లు మాత్రమే కనబడుతుందని వారికి భూమి ఎలా జీవించాలి తెలియపరుస్తుందని తమ పూర్వీకులు ఇచ్చిన జ్ఞానంతోటే వాటికి అనుగుణంగానే జీవిస్తారని అన్నారు.

**ఆదిమ తెగల పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి**

ఆదివాసులు తమ గ్రామాలలో పుట్టినప్పటినుంచి భూతల్లి గర్భంలో కలిసే వరకు చేసే కార్యక్రమాలు, అలానే ప్రకృతి కి సంబంధించిన పండగలైనా భూమి పండుగ పచ్చ పండగ తాడిచెట్ల పండగ మామిడి చెట్టు, ఇప్పచెట్టు పండగ కుటుంబ పండగలు తెగల యొక్క పండుగలు మానవులను అద్భుతమైన రీతిలో తీర్చిదిద్దడంలో ఆదివాసి పూజారులది( కోయ కొండ రెడ్డి నాయకుడు సవర,భగత కుయి కొందు మొదలైన ఇతర తెగలకు ) కీలకమైన ఘట్టాలని అన్నారు కావున ఆదిమ తెగల పూజారులకు గౌరవ వేతనం 10000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు చేశారు.

**షెడ్యూల్ ప్రాంతాలలో ఆదిమ తెగలకు ఉద్యోగ భద్రత చట్టాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు :**

షెడ్యూల్ ప్రాంతాలలోని ఆదిన తెగలు చాలా ఉన్నాయని వారి మాతృభాషలోనే బోధన జరగడం చాలా కీలకమని ఆదిమ తెగలలో విద్యార్థుల్లో సృజనాత్మకత వేగంగా అభివృద్ధి చెందుతుందని, అలానే షెడ్యూల్ ప్రాంతాలలోనే చదువుకున్న ఆదివాసీ యువతీ యువకులకు చదువుకున్న తర్వాత ఉద్యోగ కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలని సూచించారు.

**రంపచోడవరం రెవిన్యూ డివిజన్లోన ఆదివాసీ రైతులకు కోతులు బెడదతగ్గించాలి**

రంపచోడవరం లో రెవిన్యూ డివిజన్లోని మండలా లలో మైదాన ప్రాంతాల నుంచి కోతుల్ని తీసుకొచ్చి అటవీ ప్రాంతాలలో వదిలిపెట్టడం వలన ఆదివాసి రైతులకు సాగు చేస్తున్న పంటలు మొక్కజొన్న వరి జొన్న ఇతర వాణిజ్య పంటలకు చాలా ఇబ్బందిగా ఉండటం వలన వారి ఆర్థిక పరిస్థితి చాలా దీనమైన పరిస్థితిలో ఉంది కాబట్టి ప్రభుత్వ అధికారులు దీని పైన దృష్టి సారించాలని సూచించారు అలానే అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీ రైతులకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, కల్పించకపోవడం వలన రైతులు వారి కుటుంబాలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని డిమాండ్ చేశారు

**పోలవరం(రంపచోడవరం) జిల్లాను ప్రకటించినందుకు ప్రభుత్వానికి ఆదివాసీ సమాజం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు:**

షెడ్యూల్ తెగల యొక్క పీసా చట్టాన్ని గౌరవించి ఆదివాసి మనోభావాలను అనుగుణంగా భౌగోళిక పరిస్థితులు పరిపాలన సౌలభ్యం అనుగుణంగా కారం తమ్మన్న దొర జిల్లాగా నామకరణం చేయాలని ఆదివాసి సంఘాల మొరను ఆలకించి ఆదివాసులకు ప్రత్యేకమైన జిల్లాను ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ గారికి, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష గారికి ఇతర ఎమ్మెల్యేలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున ప్రత్యేకమైన ఆదివాసి ఉద్యమ అభినందనలు ఈ సమావేశంలో స్థానిక నాయకులు మడకం శ్రీను మడకం గణేష్, మడివి మహేష్ మడకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- ఏ ఎస్ దీనిష్ కుమార్.**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు), నవంబర్ 29:- స్థానిక డిగ్రీ కళాశాలలో గల రూమ్ లో భద్రపరిచి ఉన్న ఈవీఎం గోదాములను వివిధ ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దీనిష్ కుమార్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం ఈవీఎం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్, ఏం వి ఎస్ లోకేశ్వరరావు, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, టిడిపి ప్రతినిధి కె. రాజేష్, బిజెపి ప్రతినిధి కె ఆర్ రావు, వైఎస్ఆర్ సి పి ప్రతినిధి జి.వేణుబాబు స్థానిక రెవెన్యూఅధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఎలక్షన్ సెల్ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారున్నారు.

## చట్టాల పట్ల అవగాహన అవసరం

**షాద్ నగర్ 16వ అదనపు జిల్లా జడ్జి ఎస్ స్వాతి రెడ్డి**

**ఘనంగా ఢిల్లీ వరల్డ్ స్కూల్ వార్షికోత్సవాలు**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** చట్టాల పట్ల ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తద్వారా సమాజంలో ప్రశాంతమైన జీవనాన్ని పొందాలని 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతిరెడ్డి సూచించారు. షాద్ నగర్ పట్టణ రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఢిల్లీ వరల్డ్ స్కూల్ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఢిల్లీ వరల్డ్ స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వానాన్ని అందుకొని వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవానికి హాజరైన న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి సత్కరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు, అక్కడకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల రక్షణ చట్టం, బాల్యవివాహాల చట్టం, మరియు సీనియర్ సిటిజన్ ల చట్టంపై న్యాయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## అక్రమ నిర్మాణంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి..

**దాక్యూమెంట్ వెరిఫికేషన్ అనంతరం నిర్మాణాలు చేపట్టాలని హితువు పలుకుతూ..**

**సోలిపూర్ అక్రమ నిర్మాణానికి తాత్కాలిక బ్రేకులు వేశారు..**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పురపాలిక పరిధిలో మార్కెట్ యార్డ్ సమీపాన సోలిపూర్ తండా పాత జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న అక్రమ నిర్మాణ బాగోతం పై "సామాన్యుడి అస్త్రం"లో వెలువడిన కథనానికి స్పందించారు షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి..అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె సోలిపూర్ తండా శివారులో పురపాలికలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గుట్టుగా అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన వ్యవహారంలో సంబంధిత భూ యజమానికి పనులను నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపిన ఆమె అక్రమ కట్టడం స్థలానికి సంబంధించి డాకుమెంట్ వెరిఫికేషన్ కొరకు అట్టి ప్రతులను తీసుకొని కార్యాలయంలో సంప్రదించాలని నిర్మాణానికి సంబంధించిన అనుమతి ప్రతులను సైతం సమర్పించాలని అంత వరకు ఎలాంటి నిర్మాణాలు చేయరాదని అక్రమ నిర్మాణానికి ఒడిగట్టిన వారికి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు ..లేనియెడల కఠినమైన చర్యలు తప్పవని అక్రమ కట్టడం కూల్చడం ఖాయమని గట్టిగా హెచ్చరించారు..చూడాలి మరి అక్రమ కట్టడం కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది రాజకీయ క్రీడలో ఎలాంటి రిజల్ట్ రాబడుతుందో వేచి చూద్దాం....

# సంతల్లో కుళ్ళిన చేపలు, నిషేధిత క్యాట్‌ఫిష్ విక్రయాల రాజ్యం ప్రజల ఆరోగ్యంపై వ్యాపారుల గంపగుత్తి

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** శనివారం సంతల్లో కుళ్ళిన చేపలు, నిషేధిత క్యాట్‌ఫిష్ అమ్మకాలు దర్జాగా సాగుతున్న దృశ్యం ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది. ప్రజల ఆరోగ్యం అనే అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టి, అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకొని వ్యాపారులు హానికరమైన వస్తువులను విక్రయిస్తున్న విధానం విస్తృత విమర్శలకు దారి తీస్తోంది. కుళ్ళిన చేపలు నిషేధిత క్యాట్‌ఫిష్ ఆరోగ్యంపై భారీ ముప్పు హుకుంపేట శనివారం సంతలో పలువురు చేపల వ్యాపారులు పాడై దుర్వాసన వస్తున్న చేపలనే విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నిషేధం విధించిన క్యాట్‌ఫిష్‌లను కూడా సజావుగా అమ్ముతున్న దృశ్యం ఆందోళన కలిగిస్తోంది. అవగాహన లేని గిరిజనులు తక్కువ ధరకు దొరుకుతాయని ఆకర్షితులై కొనుగోలు చేస్తుండటం వల్ల అనారోగ్యం పాలయ్యే ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ఎర్ర తరపాలిన్ యుక్తి మోసపోతున్న కొనుగోలుదారులు చేపల దుకాణాలపై ఎర్ర రంగు తరపాలిన్ వేసి, చేపలపై ఎర్రటి వెలుతురు పడేలా చేసి తాజాగా ఉన్నట్టు చూపిస్తున్న వ్యాపారుల మోసం కొనుగోలుదారుల ఆగ్రహానికి కారణమైంది. పలుమార్లు అధికారులు, వినియోగదారులు హెచ్చరించినప్పటికీ వారి తీరు మారకపోవడం బాధాకరం. భారీ గోళ్లు తూకాల్లో లోపాలు, నకిలీ సరుకుల రాయబారం సంతల్లో తూనికల్లో భారీ వ్యత్యాసాలు, పాడుబడ్డ నిత్యావసరాలు, నకిలీ పప్పులు, నూనెలు, కాలం చెల్లిన సరుకులు నిర్భయంగా అమ్మబడుతున్నాయి. పురుగుమందులు వంటి ప్రమాదకర వస్తువుల విక్రయం కూడా అవగాహన లేని రైతులను మరింత సమస్యల్లోకి నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితులు కొనుగోలుదారులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంతల్లో అధికారులు కనిపించరా? ప్రజల ప్రశ్న తరచూ



జరుగుతున్న ఈ అక్రమాలపై నియంత్రణ కోసం పోలీసులు, పంచాయతీ, మార్కెట్ శాఖా అధికారులు ముందుకొచ్చి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రతి శనివారం ఇదే పరిస్థితి అధికారుల జాడ కనిపించడంలేదు. ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం, రైతులుకు వినియోగదారులకు నష్టం జరుగుతోంది" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదు అందగానే వెంటనే చర్య కుళ్ళిన చేపల స్వాధీనం సంతలో కుళ్ళిన చేపలు అమ్ముతున్నారని కొనుగోలుదారులు నేరుగా పంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదు చేయగా, పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, మహిళా పోలీస్ జ్యోతి, సచివాలయ సిబ్బంది వేగంగా స్పందించారు. చేపల దుకాణాల వద్దకు చేరుకొని కుళ్ళిన చేపలను గుర్తించి అక్కడికక్కడే తొలగించారు. ఇలాంటివి మరలా పునరావృతమైతే సంబంధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కఠిన హెచ్చరిక జారీ చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అధికారులు ముందుకు రావాలి సంతలపై నిరంతర పర్యవేక్షణ, తూకాల తనిఖీలు, నాణ్యత నియంత్రణ, నిషేధిత వస్తువులపై కఠిన చర్యలు అవసరమని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



"ఇకనైనా అధికారులు కదిలి నకిలీ సరుకుల రవాణా, కుళ్ళిన చేపలుమాంసం అమ్మకాలపై కట్టడి చేసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలి" అని కొనుగోలుదారుల అభిప్రాయమంటున్నారు.

# అరకు వ్యాలీలో 'దొర వారి నూతన రెస్టారెంట్' ఘన ప్రారంభం

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తో జోన్ చైర్మన్ దోన్ను దొర ప్రత్యేక సమక్షం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకు వ్యాలీ, నవంబర్ 29: అరకు నియోజకవర్గ కేంద్రంలో జ్యోతి సినిమా థియేటర్ రోడ్డుపై ఏర్పాటు చేసిన 'దొర వారి నూతన రెస్టారెంట్' శనివారం ఘనంగా ప్రారంభమైంది. దొర దేవ ఆహ్వానంపై ముఖ్య అతిథులుగా విచ్చేసిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దోన్ను దొర కలిసి రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. హెూటల్ యాజమాన్యం ఘన స్వాగతం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే రేగం ,మత్స్యలింగం ను పుష్పగుచ్ఛంతో ఆతిథ్యపూర్వకంగా ఆహ్వానించిన హెూటల్ యాజమాన్యం, కొత్త రెస్టారెంట్‌ను ప్రజలకు అందుబాటు లో కి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది. "నాణ్యమైన ఆహారం అభివృద్ధికి పునాది" : ఎమ్మెల్యే తరువాత మాట్లాడిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం "అరకు వ్యాలీలో కొత్త హెూటల్ ఏర్పాటు ఎంతో శుభ పరిణామం. స్థానికులు, పర్యాటకులు ఇక్కడ మంచి నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందుబాటులో పొందేలా యాజమాన్యం సేవలు అందించాలని కోరుకుంటున్నాం. వినియోగదారుల మన్ననలు పొందుతూ హెూటల్ దినదినాభివృద్ధి చెందాలి" అని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవంలో



పాల్గొన్న వారు కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, వైసీపీ అరకు నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, పద్మపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైసీపీ అరకు వ్యాలీ మండలం బూత్ కమిటీ ఇన్చార్జ్ బోయి కిరణ్ కుమార్, వైసీపీ సుంకరమెట్ట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కొర్ర అర్జున్ రావు, నాయకులు, హెూటల్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న పండగ వాతావరణం లో మెగా పేరెంట్ టీచర్ మీట్

వచ్చే ఐదు సంవత్సరాలు గాను కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళిక

జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** పాడేరు, నవంబర్ 29: 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వా ఆదేశాలు మేరకు డిసెంబర్ 5న మెగా పేరెంట్ టీచర్ మీట్ జిల్లాలో అన్ని ప్రభుత్వ సంబంధిత ప్రైమరీ పాఠశాలు, సెకండరీ పాఠశాలలు, జూనియర్ కళాశాల లో పండగ వాతావరణం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి గాను జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్, సమ్మేటివ్ అసెస్మెంట్ లా పరీక్షల ఫలితాలు, పురోగతి పై తల్లిదండ్రులకు వివరించ బడతాయని పేర్కొన్నారు. పాఠశాల, ఉపాధ్యాయులు పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపబడతాయని అన్నారు. జిల్లాలో 2945 ప్రభుత్వ పాఠశాలు, జూనియర్ కాలేజెస్ లో ఉన్న 1.8 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులు 1.2 లక్షల మంది పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై ఎంఈఓస్, ఎ టి డబ్ల్యు ఎస్, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 గంటలు వరకు, అనంతరం డొక్కా సీతమ్మ భోజన కార్యక్రమంతో ముగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, లైబ్రరీ బుక్స్ ప్రదర్శన చేయబడతాయని అన్నారు. ఫౌండేషన్ లిట్రసి న్యూమరాసి (ఏ పెళ్ళెన్,) బేస్ లైన్ పరీక్షలు జూలైలో పెట్టడం జరిగిందని, ఫలితాలు బట్టి ఏబిసిడి కేటగిరి కేటాయించి, సిడి కేటగిరీలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 6300 ఉపాధ్యాయులకు దీనిపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బేస్ లైన్ శిక్షణా కార్యక్రమం చాలా క్రమబద్ధంగా, పగడ్బందీగా జరుగుతుందని తెలిపారు. మెగా పేరెంట్ టీచర్ మీట్లో ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరుపబడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థుల ప్రతిభ, అనుమానాల నివృతి పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి క్లాస్ రూమ్ లో సమీక్షిస్తారని తెలిపారు.



సెకండరీ విద్యార్థులకు తెలుపబడే కెరియర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి, మెంటల్ హెల్త్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అంటూ అంశాలపై తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని అన్నారు. మన ప్రాంతాల్లో పండిన అరుకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని, దానికి తగినట్లుగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. రాబోయే సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళిక ప్రభుత్వం జీవో రూపంగా విడుదల చేసిందని తెలిపారు. మన జిల్లా గాను కాఫీ ప్రాజెక్ట్ నిమిత్తం 202.19 కోట్ల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాడేరు డివిజన్ 11 మండలాలో లక్ష ఎకరాలు అదనపు కాఫీ తోటలు, 75 వేల ఎకరాలలో 30 సంవత్సరాలు దాటిన మొక్కలను తొలగించి, గ్యాప్ ఫీలింగ్ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. విపత్తులు తట్టుకునే విధంగా తొమ్మిది రకాల నేటివ్ షేడ్ ప్లాంటేషన్ సిల్వర్ ఓక్ బదులుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.మల్టీక్రాపింగ్ పద్ధతిలో ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరానికి గాను 1000 యూనిట్స్ మోటరైజ్డ్ బేబీ పల్పర్ యూనిట్స్ 85% సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జీకే విధి, జీ మాడుగుల గ్రామాలలో ఎక్కువ పల్పర్ యూనిట్ మంజూరు అయ్యిందని, నిధులు మంజూరులో జాప్యం కారణంగా పనులు జాప్యం జరుగుతుందని అన్నారు. వచ్చే సంవత్సరం కాఫీ ఉత్పత్తి సమయానికి ఎక్కువ పల్పర్ యూనిట్స్ వాడకంలోకి వస్తుందని తెలిపారు. కాఫీ పండ్ల రకాలు బట్టి గ్రేట్ నిర్ధారిస్తామని, గ్రేడ్స్ నిర్ధారణ బట్టి రైతులకి గిట్టుబాటు ధర తెలియజేశారు. అరబికా కాఫీకి పార్చ్మెంట్ 450 రూపాయలు, చెర్రీ కాఫీ 270 రూపాయలు నిర్ధారించడం జరిగిందని అన్నారు. ఏ గ్రేడ్ కాఫీ పళ్ళకు కేజీ 60 రూపాయలు చొప్పున, బి గ్రేడ్ కాఫీ పళ్ళకు కేజీ 55 రూపాయలు చొప్పున నిర్ధారించామని తెలియజేశారు. కాఫీ బెర్రీ బోర్డర్ పాక్షికంగా ప్రభావిత ప్రాంతాలపై ఆంక్షలు విధించామని, ఆంక్షలు తప్పితే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీనిపై అవగాహన సదస్సులు పెట్టడం జరిగిందని తెలియజేశారు. కాఫీ విక్రాలు చేసే వాళ్ళకి లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమని శ్రీ పూజ, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీ, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, జిల్లా హార్టికల్చర్ అధికారి కరెంట్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల గ్రామ సర్పంచ్ బరిలో "పోలె అంజనేయులు.."

బూర్గుల గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన పోలె ఆంజనేయులు రాజకీయాల్లో ఎంటరయ్యారు. గ్రామస్తుల సహకారంతో సర్పంచ్గా పోటీ చేసేందుకు బరిలో దిగారు. షాద్ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొనసాగుతున్న పోలె ఆంజనేయులు నేడు గ్రామం క్లస్టర్ లో గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి ఒక ప్రిన్సిపల్ గా ఉన్న వ్యక్తి పోటీ చేస్తుండడం విశేషం. గ్రామంలో గ్రామస్థులు మిగతా వర్గాలు ఎంతో మద్దతు ఇస్తున్నాయని తాను నామినేషన్ దాఖలు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు.బూర్గుల గ్రామంలో మద్దతు ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని ఆంజనేయులు పేర్కొంటున్నారు. తనకు మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు...

## చిరుధాన్యాల ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు నవంబర్ 29: డుంబ్రిగూడ మండలం కిలోగూడ గ్రామంలో ఎన్జీవో సంజీవని చే నిర్వహిస్తున్న చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సెంటర్ ని శనివారం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, చాలా ఉపయోగాలు ఉన్నాయని, చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారుచేసి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు బీపీ షుగర్ లాంటి వ్యాధులతో బాధపడుతున్నారని, బయట లభ్యమయ్యే ఆహార అలవాట్లకు బానిసలు కాకుండా చిరుధాన్యాలచే తయారు చేస్తున్న వంటకాలు అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.



పర్యాటకులకు సాధారణ ఆహారం కాకుండా ఏజెన్సీ వంటకాలు రుచి చూపించాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలచే తయారు చేస్తున్న పలహారశాలను కూడా ప్రారంభించారు. అనంతరం కిలోగూడ గ్రామంలో మంజూరైన హెూమ్ స్టేస్ నీ పరిశీలించారు. అక్కడ నుంచి అనంతరం బలే గూడ గ్రామంలో విడివికే సెంటర్ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు, నిర్వకులకు అభివృద్ధి పరంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి ఎస్ నంద్, సంజీవని ఎన్జీవో సీఈవో దేవుళ్ళు, వాసన్ ఎన్జీవో సన్యాసిరావు, డిపిఎం ఏపీ సిఎన్ఎఫ్ భాస్కర్ రావు, డుంబ్రిగూడ ఎంపీడీవో, డుంబ్రిగూడ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్





**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పట్టణ 16 వ వార్డు కాంగ్రెస్ నాయకులు కడకంచి రమేష్ మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చే మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన శ్రీమతి శ్రీ కవిత కొయ్యడ రవి , వైష్ణవి విశ్వ స్వయంగా ప్రతిరోజు ఆహారాన్ని తయారుచేసి మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న కొయ్యడ రవి కుటుంబాన్ని అభినందించిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు ఈ మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన 16వ వార్డు కాంగ్రెస్ నాయకులు కడకంచి రమేష్ ని అభినందించారు తమ వంతు సహకారంగా బియ్యం కూరగాయలు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు అమ్మ ఫౌండేషన్ టీం తరఫున ధన్యవాదాలు చేశారు ఈ సేవా కార్యక్రమంలో బింగి నరసింహులు ,మద్దెల కార్తీక్, తుంగ సతీష్, ఎండి అప్రోచ్, కొలుకోండ శ్రీను, ఊలేంగుల మణీ తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ ముప్పు ముంచుకొస్తుండడంతో రైతులకు హెచ్చరిక

**పంట రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచన - హుకుంపేట వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల రైతులకు హుకుంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి,సుధాకర్ పలు సూచనలు ఇచ్చారు. ఇటీవల కాలం లో బంగాళాఖాతంలో ఏర్పడిన లోపభూయిష్ట వాయుగుండం తుఫానుగా మారే అవకాశం ఉన్నందున జిల్లా మొత్తం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పంటలకు నష్టాన్ని నివారించేందుకు వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని హుకుంపేట వ్యవసాయ శాఖ అధికారులు అత్యవసర సూచనలు జారీ చేశారు. కోసిన పంటను వెంటనే కుప్పలు పెట్టాలి తీవ్ర గాలులు, భారీ వర్షపాతానికి ముందుగానే రైతులు కోసిన ధాన్యం, నువ్వులు, మిల్లెట్ పంటలను: ఎత్తైన ప్రదేశాల్లో కుప్పలుగా ఉంచాలి, టార్పాలిన్లతో బిగుతుగా కప్పి రక్షించాలి, నీరు చేరకుండా చుట్టూ కాలువలు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు.“వర్షపు నీరు పంట మీద పడితే మొలకలు రావడం, పసలు పడిపోవడం, నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే ఒక్క గంట ఆలస్యం కూడా చేయకూడదు,” అని వ్యవసాయ అధికారి రైతులను అప్రమత్తం చేశారు. ఇంకా కోత ప్రారంభించని రైతులు కోత వాయిదా వేయాలి తుఫాను ప్రభావం తగ్గి వాతావరణం స్థిరపడే వరకు: కోత వాయిదా వేసి పంటను నిల్వ ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.“ఈ సమయంలో కోతకు దిగితే పంట ఎండకపోవడమే కాకుండా వర్షంతో పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది,” అని అధికారులు స్పష్టం చేశారు. పంట రక్షణకు ప్రత్యేక మార్గదర్శకాలు పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలుగా: టార్పాలిన్ షీట్లు కప్పడం ఉప్పు ద్రావణం పిచికారీ చేసి ఫంగస్, పుప్పొడి, దుర్వాసనను నివారించడం ముఖ్యమని పేర్కొన్నారు. “ఎదుర్కొంటున్న వాతావరణ పరిస్థితుల్లో పంట రక్షణకు ఇవి అత్యంత కీలకం” అని అధికారులు



తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి వ్యవసాయ అధికారి “ప్రతి రైతు తుఫాను అప్డేట్లను గమనించాలి. పంటను రక్షించుకోవడం ఇప్పుడు అత్యవసరం. ప్రభుత్వ సూచనలు, స్థానిక అధికారుల సూచనలను పాటిస్తే నష్టం తగ్గించుకోవచ్చు,” అని హుకుంపేట వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌తో పన్నుల వసూళ్లకు ఊపిరి






**అభ్యర్థులకు గ్రామపంచాయతీ ‘నో డ్యూ’ తప్పనిసరి**

**ఎలక్షన్లు రాకపోతే పన్నులు వసూలు కావా**

**భీంపల్లి లో అధిక మొత్తంలో పాత బకాయిలు వసూలు**


**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** హుజురాబాద్ నియోజకవర్గంలోని , స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్ను, నల్లపన్ను బకాయిల వసూళ్లు ఊపందుకున్నాయి. ఎన్నికలలో పోటీచేయాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ‘నో డ్యూ సర్టిఫికెట్’ సమర్పించాల్సి ఉండటంతో, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పన్నులు ఒక్కసారిగా భారీ మొత్తంలో ప్రభుత్వ ఖాతాలో చేరుతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీలు సాధారణ రోజుల్లో వసూలు చేయలేకపోయిన పన్నులుఎన్నికల సమయంలో మాత్రం పూర్తిస్థాయిలో వసూలవుతున్న అధికారులను ఆశ్చర్యప రుస్తోంది. ఇంతకాలం పట్టించుకోని బకాయిదారులు ఇప్పుడు అభ్యర్థిత్వం దృష్ట్యా వెంటనే పన్నులు చెల్లించేందుకు ముందుకు రావడం ప్రత్యేకంగా కనిపిస్తోంది. అభ్యర్థిత్వ దాఖలకు నిబంధనల ప్రకారం, చిన్నపాటి బకాయిలు ఉన్నా కూడా నో డ్యూ సర్టిఫికెట్ జారీ కాకపోవడం వల్ల అభ్యర్థులు రాత్రికి రాత్రే పన్నులు క్లియర్ చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో చాలా చోట్ల వసూళ్లు చేపడుతూ, ఎన్నికల సన్నాహకాల నడుమ ఆదాయం పెచ్చుకుంటున్న గ్రామ పంచాయతీలు. స్థానిక ప్రజలు, రాజకీయ వర్గాల్లో ఈ అభివృద్ధి చర్చనీయాం శమైంది. ఎన్నికల ప్రభావంతో పాత బకాయిలన్నీ తీర్చబడడం, గ్రామపంచాయతీలో కొంత వరకు నయమే,

# భారీ బైక్ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వాసాల శ్రీనివాస్

**సామాన్యుడి అస్రం కమలాపూర్ :** కమలాపూర్ మండలం బింపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి పోటీ చేస్తున్న వాసాల శ్రీనివాస్ శనివారం నాడు తన నామినేషన్ పత్రాలను భారీ బైక్ ర్యాలీతో ఘనోత్సాహంగా దాఖలు చేశారు. గ్రామ చౌరస్తాలో నినాదాలతో పార్టీ శ్రేణులు సమీకరయ్యారు. అభ్యర్థి శ్రీనివాస్‌కు సంఘీభావం ప్రకటిస్తూ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువత, బైక్‌లపై ఊరంతా ర్యాలీగా సంచరించడంతో బింపల్లి కాంగ్రెస్ పార్టీ యువత, కళకళలాడింది. ర్యాలీ అనంతరం ఆయన ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై అభ్యర్థికి మద్దతు తెలుపుతూ ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ, “పేదల సంక్షేమమే మా ప్రాధాన్యం. గ్రామ



అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవలను ప్రజలు గమనిస్తున్నారు. బింపల్లి ప్రజలు ఆశీస్సులు అందిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తాను” అన్నారు. ర్యాలీతో గ్రామం మొత్తం సందడి వాతావరణం



నెలకొనగా, కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ నామినేషన్ కార్యక్రమం బింపల్లిలో ఎన్నికల వేడి మరింత పెంచిన ఘటనగా స్థానిక రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# తనుగుల చెక్‌డ్యామ్‌పై కౌశిక్ రెడ్డి ఆరోపణలు చిన్నపిల్లల చేష్టలే

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబులతో కూల్చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలు “చిన్నపిల్లల మాటలు, చిన్నపిల్లల చేష్టలు” అని మైనార్టీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సలీం పాషా తీవ్రస్థాయిలో స్పందించారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సలీం పాషా “ఎమ్మెల్యేగా బాధ్యత అంటే అభివృద్ధి గురించి మాట్లాడటం. ఇప్పటివరకు నియోజకవర్గానికి ఒక అభివృద్ధి పనైనా చేశావా? చేసేందుకు చేతనైతే బాగుండేది కానీ చేతకాకపోతే కనీసం అబద్ధపు ఆరోపణలు చేయకుండా ఉండాలి. దగ్గరుండి చూసినట్టు కథలు చెప్పే ముందు నిజాలు తెలుసుకోవాలి” అని మండిపడ్డారు.అలాగే గతంలో ఇసుక మాఫియాకు జన్మనిచ్చింది ప్రభుత్వమేనని గుర్తుచేశారు. “వందల లారీలు అడ్డుకుని ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకుడు బల్మూర్ వెంకట్‌పై కేసులు పెట్టించి అరెస్టులు చేయించిన ప్రభుత్వమే కాదా?” అని కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాఫియాల గుండెల్లో గునపం గుచ్చేలా పనిచేస్తోందని, ఇసుక అక్రమ రవాణాపై పూర్తిగా కట్టడి చేస్తూ ప్రజలకు మంచి పాలన అందిస్తోందని సలీం పాషా పేర్కొన్నారు. “ప్రజలను మభ్యపెట్టే అబద్ధపు ప్రచారాలకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదు. హుజురాబాద్ నియోజకవర్గం వోడితల ప్రణవ్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు



సాగుతోంది. అబద్ధాలు మాట్లాడి టైంపాస్ చేస్తున్న వారికి ప్రజలే సమాధానం చెబుతారు” అని హెచ్చరించారు

## కొమురవెల్లి దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడికి బీసీ సంఘాల పిలుపు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ: కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాన్ని తప్పుపడుతూ ఈ నెల 30న దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు బీసీ సంఘాలు ప్రకటించాయి. ఆలయ కమిటీ చైర్మన్ పదవి గొల్లబీసీ లకు ఇవ్వాల్సినచోట, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం ఎండోమెంట్స్ శాఖ అధికారుల దుర్వినియోగానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు.ఈ నేపథ్యంలో గొల్ల, కురుమ సంఘాలు సహా బీసీ, సబ్బండ ఉపకులాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని జనగామ బీసీ జెఏసి ఛైర్మన్ సెవెల్లి సంపత్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా బీసీ జెఏసి

## జనగామ పట్టణంలో 7 8 9 వార్డులలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి



**సామాన్యుడి అస్త్రం జనగామ** ఎండి అజారుద్దీన్ సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు జనగామ జనగామ పట్టణంలో 7 8 9 వార్డులలో సిపిఎం పట్టణ కమిటీ బృందం పర్యటించింది ఈ సందర్భంగా ఎండి అజారుద్దీన్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కమిషనర్ మరియు శానిటేషన్ ఎస్ఐ సిబ్బంది పట్టించుకోవడం లేదు కాబట్టి ఎక్కడ చెత్త అక్కడ ఉన్నది అని అన్నారు ఈ చెత్త వలన దోమలు మురుగు వాసన ద్వారా రోగాల బారిన ప్రజలు పడుతున్నారు అని అన్నారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పెషల్ డ్రైవ్ తీసుకొని వార్డును సందర్శించి పూర్తిగా పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు లేకపోతే లక్ష్మయ్య కుంట గిర్నిగడ్డ గోదాం ఏరియా ప్రజలందరి సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రిజ్వాన్ బాబర్ మున్నా యాకూబ్ లక్ష్మణ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నుండి బారాస పార్టీ లో చేరికలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి ఎమ్మెల్యే పల్లా పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు బానోత్ లక్ష్మణ్,బానోత్ రవి,బానోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పెద్దలను కలిసిన జనగామ డిసిసి అధ్యక్షులు.

**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ని, ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని, రవాణా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీమతి ధన్వంతి లకావత్ మరియు పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేసి, వారి ఆశీర్వాదాలు అందుకున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలపరిచే దిశగా పలువురు అంశాలను నాయకులతో చర్చించినట్లు సమాచారం



## బేల్టు షాపులపై ఎస్ఐ మెరుపు దాడి

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామం నివాసి బోయిని హరీశ్ (29, ముదిరాజ్) అక్రమంగా మద్యం అమ్ముతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు 29-11-2025 సాయంత్రం 6 గంటల సమయంలో ఇల్లందకుంట ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో నిందితుడిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవంటూ ఎస్ఐ హెచ్చరించారు.

# రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు దారాదత్తం

దుష్ట చతుష్టయం ను లై డిటెక్టర్ టెస్టులు చేస్తే నిజాలు బయటకు వస్తాయి

హాజరుకాని భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి..

ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారు

హిల్ట్ పాలసీపై చర్చకు పూర్తి ఆధారాల ఫైల్స్‌తో అసెంబ్లీ మీడియా పాయింట్‌కు వచ్చిన బీజేపీ నేత ఏలేటి



**హైదరాబాద్ :** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ.6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ఫ్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు. దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా.. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టారా? అంటూ ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు. స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**మాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 విద్యార్థులు ప్రకృతితో మమేక మవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫో ర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 10 ఏళు గా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధా నించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు. జిల్లా విద్యాశా ఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వా మ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

**సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి...**

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.**

**పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన..**





**కోరుట్ల :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయనగర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలు గురించి గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్,ఏఎన్ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనంతరం జిల్లా ఉప వైద్యాధికారిపట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని,లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని,అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెస్తామని,వారు శిక్షార్హులేనని ఉప వైద్యాదికారి జైపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి, ఆర్ఎంవో వినోద్ కుమార్, రమేష్,హెల్త్ ఎద్యుకేటర్ భూమేష్,శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ,ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,రబ్బానీ రియాజ్, ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పేరు వింటేనే వణికిపోతున్న కాంగ్రెస్ శ్రేణులు



**సమాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** రాజకీయ వేడి పెరుగుతోంది. ప్రోటోకాల్ విషయాన్ని పెంచి చూపిస్తూ కాంగ్రెస్ నేతలు చేసే వ్యాఖ్యలు హాస్యాస్పదమని, వారికే ప్రోటోకాల్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని బి ఆర్ ఎస్ యువజన నాయకుడు మోరే మధు విమర్శించారు .కౌశిక్ రెడ్డి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక కాంగ్రెస్ నేతలు ఆందోళనకు గురవుతున్నారని మధు మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చి మరిచిన హామీలను కౌశిక్ రెడ్డి ఎండగడుతుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో అసహనం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. “తాటాకు చప్పులకే వణికే నాయకులు భౌతిక దాడులు చేస్తే బి ఆర్ ఎస్ చూస్తూ ఊరుకోదు. దాడికి ప్రతిదాడి తప్పదు” అని హెచ్చరించారు. వార్డు మెంబర్‌గానైనా గెలవని వ్యక్తి నియోజకవర్గ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ నాయకులపై ఆయన తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. రాజకీయాల్లో హుందా గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు సంతలో పశువులు కొన్నట్టే ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, కోర్టు చేతిలో చివాట్లు తిన్న విషయాన్ని మరచిపోవద్దని మధు గుర్తు చేశారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి, వాటిని ప్రశ్నిస్తే దిష్టిబొమ్మలు దహనం చేసే స్థాయికి దిగజారిన కాంగ్రెస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

## ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**ప్రపంచ ప్రముఖులకు ఆహ్వానాలు పంపిన ప్రభుత్వం**

**హైదరాబాద్ :** తరలిరండి ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి..” అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారు. ఇందుకోసం దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే సమాచారం పంపించారు. యూఏఈ ఇ రాజవంశానికి చెందిన, ఎమిరేట్స్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ డైరెక్టర్ షేఖ్ తారిక్ బిన్ ఫైజల్ అల్ ఖసిమి, రస్ అల్ ఖైమా ప్రతినిధులు, డుయిష్ బోర్సే గ్రూప్ హెడ్ లుడ్విగ్ హింజెల్మన్, , ఎన్రిషన్ (ఇనితీతిబబతినీని) వ్యవస్థాపక భాగస్వామి విన్సన్ (చితినిబబినీని), మాండయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ గ్రూప్ సీఈఓ బెన్నెట్ నియో తో పాటు పలు టెక్ కంపెనీల సీఈవోలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే సంసిద్ధతను తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ – జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ‘తెలంగాణ రైజింగ్ 2047’ దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్మ్యాప్ను రూపొందించింది. ఈ లక్ష్యాలను.. ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..’ అని ముఖ్యమంత్రి పేరిట సందేశంతో ఆహ్వన లేఖలు పంపించారు.

## 83ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫామ్ తప్పకుండా ధరించాలి

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట :** క్రమశిక్షణతో నడుచుకునే ఆటో డ్రైవర్లకు సన్మానించడం జరుగు తుంది. చట్ట వ్యతిరేకం కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్. ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నియమాలు, వాహన పత్రాలు, రోడ్డు భద్రత, పార్కింగ్ నియమాలు వంటి అంశాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులే స్వయంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్స్ ధరింపజేయడం పట్టణంలో ప్రత్యేక చర్చనీయాంశ మైంది. 90% ఆటో డ్రైవర్లు యూనిఫా మ్‌లో ప్రస్తుతం సిద్దిపేటలో దాదాపు 90 శాతం ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం ప్రజల్లో విశేష స్పందన తెచ్చింది. యూనిఫామ్ వలన డ్రైవర్‌ను త్వరగా గుర్తించే సౌలభ్యం, ప్రయాణికులకు భద్రత, ఆటో రంగంలో క్రమశిక్షణ పెంపు వంటి ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నా యి. యూనిఫామ్ ధరించడం వలన డ్రైవర్లు ప్రయాణికులతో అనుచిత ప్రవర్తనకు దూరంగా ఉంటారని అధికారులు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ మార్పును ప్రశంసిస్తూ–ఇంతవరకు ఆటో డ్రైవర్లు ఇలా యూనిఫామ్‌తో కనిపించడం ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు అందరూ చక్కగా యూనిఫామ్‌లో కనిపించడం చూసి భద్రతాభావం పెరిగింది” అని అభిప్రాయపడ్డారు. అధికారులు ఒంటరి మహిళలపై అసభ్య ప్రవర్తన చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిపి విజయకుమార్ ఆదేశాల మేరకు సిద్దిపేటలో ఆటో డ్రైవర్లలో క్రమశిక్షణ తీసుకురావడంలో ట్రాఫిక్ విభాగం చేస్తున్న కృషి అభినందనీయం. యూనిఫామ్ డ్రైవ్‌కి ప్రజలు ఇస్తున్న మంచి స్పందన, ఈ కార్యక్రమం ఎంత ప్రభావవం తంగా ఉందో నిరూపిస్తుంది. యూనిఫామ్ వలన ఆటో డ్రైవర్ల గుర్తింపు సులభమవు తోంది, భద్రత పెరుగుతోంది, ప్రయాణికుల విశ్వాసం మరింత బలపడుతోంది. సిద్దిపేటను శాస్త్రీయ ట్రాఫిక్ పట్టణంగా తీర్చిదిద్దడానికి ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయి. క్రమశిక్షణ, మర్యాదతో సేవలు అందించే ఆటో డ్రైవర్లను నెలకు ఒకసారి గుర్తించి సన్మానించే కార్యక్రమాన్ని అమలు చేయనున్నాము, అని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ తెలిపారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు.

**జగిత్యాల :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగనీ జలజ, సింగం పద్మ, బక్కశెట్టి



# దిగజారిపోయేలా కనిపిస్తానంటే ఒప్పుకోను

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

అలాంటివాటికి నో

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది. ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.

# బన్నీ గడప ముందు బడా డైరెక్టర్లు



పుష్ప, పుష్ప 2 చిత్రాలలో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అంతకు ముందు వరకు సౌత్ ఇండస్ట్రీకే పరిచయం ఉన్న బన్నీ..పుష్ప చిత్రంతో నార్త్ ఆడియన్స్‌కి బాగా దగ్గరయ్యాడు. ఇప్పుడు అల్లు అర్జున్ సినిమా అంటే.. బాలీవుడ్ సైతం ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. బన్నీ కూడా పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకోనే కథలను ఎంచుకుంటున్నాడు. తన తదుపరి చిత్రాన్ని అట్లీతో ప్రకటించాడు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాదిలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం బన్నీతో సినిమా చేసేందుకు పలువురు బడా డైరెక్టర్లు లైన్‌లో ఉన్నారు.

అందులో ముందు వరుసలో ఉన్నది త్రివిక్రమ్ శ్రీనివాస్. పుష్ప 2 చిత్రం తర్వాత బన్నీ.. త్రివిక్రమ్‌తోనే సినిమా చేయాల్సి ఉంది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటించారు. అయితే అల్లు అర్జున్ సడెన్‌గా అట్లీ వైపు మొగ్గు చూపాడు. ఆ తర్వాత త్రివిక్రమ్ అదే కథతో ఎన్టీఆర్‌తో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చాయి కానీ..దీనిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు. త్రివిక్రమ్ ఆ కథను బన్నీతో చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నాడట. మరోవైపు యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి ప్రభాస్‌తో సినిమా ప్రకటించాడు. అదే సమయంలో అల్లు అర్జున్‌తోనూ ఓ సినిమా ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం అట్లీ సినిమాతో బన్నీ.. ప్రభాస్ స్పిరిట్ చిత్రంలో సందీప్ బిజీగా ఉన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చే మూవీకి కాస్త టైం పట్టే అవకాశం ఉంది. అయితే త్రివిక్రమ్, సందీప్‌తో పాటు తాజాగా మరో దర్శకుడి పేరు కూడా బన్నీ ఖాతాలో చేరింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా అల్లు అర్జున్‌తో సినిమా తీసేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. ఇప్పటికే లోకేష్ కనగరాజన్ బన్నీకి కథ వినిపించాడట. వీరిద్దరి కాంబినేషన్ దాదాపు సెట్ అయినట్లేనని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. వీరితో పాటు ప్రశాంత్ నీల్, సంజయ్ లీలీ భన్సాలీ కూడా బన్నీ కోసం కథలను సిద్ధం చేసుకున్నారట. మరి వీరిలో బన్నీ ఎవరికి చాన్స్ ఇస్తారనేది కొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం బన్నీ తన ఫోకస్ అంతా అట్లీ సినిమాపైనే పెడుతున్నాడు. రూ.700 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

# రాంచీలో రేపే తొలి వన్డే.. సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు'పై కన్నేసిన కోహ్లీ!

భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రేపటి నుంచే మొదలవ్వనుంది. టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌తో పరువు పోగొట్టుకున్న టీమిండియా 50 ఓవర్ల ఫార్మాట్లో విజయంతో మురవాలనే కసితో ఉంది. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ స్క్వాడ్‌తో కలవడం జట్టు బలాన్ని పెంచింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆఖరి వన్డేలో దంచేసిన ఈ ద్వయం.. ఇప్పుడు స్వదేశంలోనూ సత్తా చాటాలనే కసితో ఉంది. రాంచీలో ఆదివారం జరుగబోయే తొలి వన్డే కోసం రన్ మెషీన్ విరాట్ సుదీర్ఘ సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. రాంచీలో శతకం సాధించాడంటే ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలతో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను కోహ్లీ అధిగమిస్తాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదు. కానీ, వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడాలంటే ప్రతి మ్యాచ్‌లోనూ నికలడగా రాణించాల్సి ఉంది. ఆసీస్ పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో చెలరేగిపోవాలనే పట్టుదలతో ఉన్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై సూపర్ సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు (49 శతకాలను) సమం చేసిన కోహ్లీ.. దక్షిణాఫ్రికాపై అలాంటి భారీ ఇన్నింగ్స్ ఆడాలని భారత కెప్టెన్ రాహుల్, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. సఫారీలపై రాంచీలో విరాట్ సెంచరీ కొడితే వన్డేల్లో అత్యధికసార్లు మూడంకెల స్కోర్ చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. ఒకవేళ రాంచీలో 64 పరుగులే చేసినా అతడు ద్వైపాక్షిక వన్డే సిరీస్ లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 9,936 రన్స్ ఉండగా.. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.



**9 నెలల విరామం తర్వాత**

సొంతగడ్డపై కోహ్లీ ఈ ఏడాది ఫిబ్రవరిలో చివరి వన్డే ఆడాడు. దాదాపు 9 నెలల విరామం తర్వాత తనదైన బ్యాటింగ్‌తో అభిమానులను రంజింపజేసేందుకు సిద్ధమవుతున్నాడీ రికార్డ్ బ్రేకర్. టెస్టు సిరీస్‌లో ఘోర పరాజయంతో డీలా పడిన జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపి.. అదిరే విజయాన్ని కట్టబెట్టాలని కోహ్లీ భావిస్తున్నాడు. అందుకే.. శనివారం నెట్స్‌లో అతడు అన్ని రకాల షాట్లు ఆడుతూ తన ఫుట్‌వర్క్ చాటుకున్నాడు. బ్యాక్‌ఫుట్‌లోనూ సాధన చేసిన కింగ్ కోహ్లీ.. త్రోడౌన్ బంతుల్ని సమర్థంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, కుర్రాడు యశస్వీ జైస్వాల్ సైతం నెట్స్‌లో చెమటోడ్చారు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో హిట్‌మ్యాన్‌తో కలిసి యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు.

టీమిండియా స్క్వాడ్ : రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.

## ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ విడుదల.. ముంబయి ఇండియన్స్-ఆర్‌సీబీ మధ్య తొలి మ్యాచ్..!

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ జనవరి 9న మొదలుకానున్నది. తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబయిలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నవంబర్ 29న శనివారం ఈ విషయాన్ని ప్రకటించింది. గతంలో నవంబర్ 27న ఢిల్లీలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేష్ జార్జ్ టోర్నమెంట్ తేదీలు, వేదికలను వెల్లడించిన విషయం తెలిసిందే. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి దశ జనవరి 9 నుంచి జనవరి 17 వరకు నవీ ముంబయిలో జరుగుతుంది. రెండో దశ జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదర (బరోడా)లో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ వడోదరలోనే జరుగుతుంది. లీగ్ దశలో మొత్తం 20 మ్యాచులు జరుగుతాయి. ఎలిమినేటర్ ఫిబ్రవరి 3న జరుగుతుంది. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఫైనల్ జరుగుతుంది. షెడ్యూల్‌లో కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్స్ మ్యాచులు ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మొత్తం 277 మంది ఆటగాళ్లు వేలానికి అందుబాటులో రాగా.. ఇందులో 67 మంది ఆటగాళ్లను మాత్రమే ఆయా జట్లు కొనుగోలు చేశాయి. ఇందులో




23 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు ప్లేయర్ల కోసం రూ.40.8 కోట్లు ఖర్చు చేశాయి. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ నెగ్గగా.. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను ఎగరేసుకొని పోయింది. ఈ సీజన్‌లో ఏ జట్టు ట్రోఫీని నెగ్గుతుందో చూడాల్సిందే. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ ఆడాల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్

## తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు: కెప్టెన్ కేఎల్ రాహుల్



టీమిండియా స్టార్ రిషభ్ పంత్ వన్డే మ్యాచ్ ఆడి ఏడాది దాటిపోయింది. గతేడాది శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చివరగా ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వన్డే బరిలో దిగాడు. టెస్టుల్లో రెగ్యులర్ ఆటగాడిగా బిజీ అయిన రిషభ్ పంత్.. చాన్నాళ్లుగా వన్డే ఫార్మాట్‌కు దూరమయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 గెలిచిన భారత జట్టులోనూ పంత్‌కు స్థానం దక్కలేదు. అయితే, తాజాగా సొంతగడ్డపై సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు మాత్రం సెలక్టర్లు పంత్‌ను ఎంపిక చేశారు. శుబ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతడికే కెప్టెన్ చేస్తారని కూడా భావించగా.. సీనియర్ కేఎల్ రాహుల్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గుచూపింది.

వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా?

ఇక రాహుల్ కెప్టెన్సీలో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ రాంచీ వేదికగా మొదలుపెట్టనుంది. ప్రొటీస్ జట్టుతో ఆదివారం జరిగే ఈ మ్యాచ్ తుదిజట్టు కూర్పు, పంత్ స్థానం గురించి చర్చ నడుస్తుండగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు శనివారం మీడియాతో మాట్లాడిన రాహుల్‌కు.. పంత్ గురించి ప్రశ్న ఎదురైంది. వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా? లేదంటే మీరే కీపర్‌గానూ వ్యవహరిస్తారా? అని విలేకరులు రాహుల్‌ను అడిగారు. ఇందుకు బదులిస్తూ.. "రిషభ్ స్పెషలిస్టు బ్యాటర్‌గా ఆడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

తుదిజట్టులో తప్పక ఉంటాడు

తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు. అయితే, వికెట్ కీపర్‌గా తను ఉంటాడా? లేదా? నేనే ఆ బాధ్యతలు నిర్వర్తిస్తానా అనేది రేపే (ఆదివారం) తెలుస్తుంది" అని రాహుల్ పేర్కొన్నాడు. మొత్తానికి తుదిజట్టులో పంత్‌కు చోటు ఉందని చెప్పి.. అతడి వన్డే రీఎంట్రీని రాహుల్ ధ్రువీకరించాడు. కాగా రెండేళ్లుగా కేఎల్ రాహుల్ వన్డేల్లో టీమిండియా వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, సౌతాఫ్రికాతో సిరీస్‌లో కెప్టెన్సీ చేస్తున్నందున కీపర్‌గా అదనపు భారాన్ని అతడు పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇక నవంబరు 29- డిసెంబరు 6 వరకు భారత్- సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. ప్రొటీస్ జట్టు చేతిలో టెస్టుల్లో టీమిండియా 2-0తో వైట్‌వాష్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో పంత్ సహా కీలక బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.

**సౌతాఫ్రికాతో వన్డేలకు భారత జట్టు**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.